





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 217 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 13 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 217 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 13 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత


**ఉదయం తుదిశ్వాస విడిచిన పర్యావరణ ప్రేమికుడు**



**పెన్ పవర్ డెస్క్:**మొక్కల ప్రేమికుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన వయసు 85 సంవత్సరాలు. జీవితమంతా మొక్కలు నాటి పెంచిన ఆయన ఇంటి పేరే వనజీవి అయింది. రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి. కోటికిపైగా మొక్కలు నాటిన రామయ్య సరికొత్త రికార్డు సృష్టించారు. 2017లో రామయ్యను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

## పాకిస్థాన్ లో భారీ భూకంపం

- రావల్పిండికి 60 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం
- రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రత
- జమ్మూకశ్మీర్ వరకు ప్రకంపనలు



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ ను భారీ భూకంపం వణికించింది. రావల్పిండికి 60 కిలోమీటర్ల దూరంలో... భూ ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకటించింది. రిక్టర్ స్కేలుపై

వివరాలు 2లో..

## రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- రాష్ట్రపతికి బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు
- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది.

వివరాలు 2లో..

## వైసీపీకి షాక్... నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం

- నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు
- వైసీపీకి 27 మంది కౌన్సిలర్లు
- జనసేనలో చేరిన 14 మంది వైసీపీ కౌన్సిలర్లు




**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు వైసీపీ చేజారాయి. తాజాగా ఆ పార్టీకి మరో షాక్ తగిలింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా... వీరిలో 27 మంది వైసీపీ, ఒక టీడీపీ కౌన్సిలర్ ఉండేవారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లలో 14 మంది జనసేనలో చేరారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమయింది. నిడదవోలు మున్సిపాలిటీ కూడా చేజారి పోవడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయాయి.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబ రంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత



- ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్
- ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత
- ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు

పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## దేశ చరిత్రలో సంచలనం.. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు..



**పెన్ పవర్ డెస్క్:**దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం తమిళనాడులో జరిగింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే ఏకంగా పది బిల్లులు చట్టాలుగా మార్పు చెందాయి. అసెంబ్లీ

వివరాలు 2లో..

## నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం
- ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం
- నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ

వివరాలు 2లో..



## వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో అమలు చేయం

- మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన వక్ఫ్ చట్టం
- రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దన్న మమతా బెనర్జీ
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్న మమతా బెనర్జీ

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో




వివరాలు 2లో..

## ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది

- వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైజాగ్ ఫిల్మ్ క్లబ్ దారి తప్పిందన్న గంటా
- ఫిల్మ్ క్లబ్ లో 15 వందల మంది సభ్యులు ఉన్నారని వెల్లడి
- సినీ పరిశ్రమకు వైజాగ్ సెంటిమెంట్ ప్రాంతమన్న గంటా

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 2015లో విశాఖలో ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశామని... 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫిల్మ్ క్లబ్ దారి తప్పిందని తెలిపారు.



వివరాలు 2లో..

## పులి అన్నావ్, తొడగొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లావు?

**కాకాణిపై సోమిరెడ్డి సెటైర్**

- ఎక్కడికీ పారిపోలేదంటున్నావ్ మరి ఎక్కడా కనిపించవేం?
- పోలీసుల విచారణకు హాజరు కావడంలేదేమని నిలదీత
- ఒకవేళ జైలుకు వెళితే అక్కడ నీ ఫ్రెండ్ వంశీ ఉంటాడు.. పలకరించు అంటూ ఎద్దేవా



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో మైనింగ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచార ణకు రావాలని ఆదేశించారు. అయితే, మూ డుసార్లు నోటీసులు పంపినప్పటికీ కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పందించలేదు. మొదటిసారి నోటీసులు అందుకున్న సమయంలో మీడియా ముందుకు వచ్చిన కాకాణి.. తాను నియోజకవర్గంలోనే ఉంటానని, ఎక్కడికీ పారిపోనని చెప్పారు. ప్రస్తుతం ఆయన జాడ తెలియక పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# నెల్లూరు జిల్లాలో అమోనియా గ్యాస్ లీక్




**పెన్ పవర్ డెస్క్:**నెల్లూరు జిల్లాలో అమోనియా గ్యాస్ లీక్ కలకలం సృష్టించింది. టీపీగూడురు మండలం అనంతపురం గ్రామంలోని వాటర్ బేస్ కంపెనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం గ్యాస్ లీక్ కావడంతో కార్మికులు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఊపిరాడక పది మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అంబులెన్స్ ల సాయంతో వారిని హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతపురం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకూ గ్యాస్ వ్యాపించిందని స్థానికులు తెలిపారు. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించారు.

- పదిమంది కార్మికులకు అస్వస్థత
- భయంతో పరుగులు పెట్టిన మిగతా కార్మికులు
- టీపీగూడూరు మండలం అనంతపురంలో ఘటన
- చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించిన గ్యాస్

## ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ.. నా దగ్గర ఆధారాలున్నాయి

**అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్**



**పెన్ పవర్ డెస్క్:** ఈవీఎంల పనితీరుపై చాలా కాలంగా అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా 2024 ఎన్నికల తర్వాత ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈవీఎంలు రీకౌంటింగ్ చేయాలంటూ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# శారదా పీఠానికి దారేది...

విశాఖ శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇప్పటికే 15 ఎకరాల భూముల అనుమతులు రద్దు చేసిన సర్కార్ తాజాగా ఆక్రమించిన 5వందల కోట్ల విలువైన భూములపై ఫోకస్ చేసింది. ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే తామే కూల్చివేస్తామంటూ నోటీసుల్లో ప్రస్తావించింది.భక్తి ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించింది విశాఖ శారదాపీఠం. వందల కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందల కోట్లు విలువైన భూములను తమ ఆధీనంలోకి తీసుకుంది. వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది విశాఖ శారదాపీఠం. గత ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా భూములను ఆక్రమించింది. వందల కోట్ల భూములను కబ్జా చేసేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత శారదాపీఠం భూములపై ఫోకస్ చేసింది. తాజాగా ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయాలని పీఠం మేనేజర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాదు వారం రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే తామే ఆక్రమణలను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. సర్వే నంబర్ 90లో ఉన్న రహదారి భూమిని ఆక్రమించుకున్నారని ఇది ప్రభుత్వ భూమి. ఇందులో నిర్మాణాలు చేశారని నోటీసుల్లో స్పష్టం చేసింది. భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో, అక్రమ నిర్మాణాలను ఎందుకు జప్తుచేయకూడదో వారంరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలో శారదా పీఠం ఉంది. ఈ పీఠం చుట్టూ జీవీఎంసీ, రెవెన్యూ శాఖకు చెందిన విలువైన భూములు ఉన్నాయి. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ భూములను పీఠం ఆక్రమించుకుని నిర్మాణాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటి విలువ 5వందల కోట్లపైనే. ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడంతో శారదాపీఠం అడ్డుకుంది. భూములపై దృష్టి పెట్టిన కూటమి సర్కార్ కలెక్టర్, జేసీలను అమరావతికి పిలిపించి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుంది. ఆ తర్వాత ఆక్రమణలపై శారదాపీఠానికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం-1905లోని సెక్షన్ 7 కింద పెందుర్తి తహసీల్దార్ శారదాపీఠానికి నోటీసులు ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ ఆమోదించిన మున్సిపల్ స్థలం కూడా పీఠం ఆక్రమణలో ఉంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ హోదాలో కలెక్టర్ మరో నోటీసు ఇవ్వనున్నారు.శారదా పీఠం విశాఖ నగరంలోని పెందుర్తి మండల పరిధిలోని చినముషిడివాడలో ఉంది. ఇక్కడ సర్వే నెంబరు 87/1లో ఈనాం పుంజ 4.85 ఎకరాలుంది. ఇందులో 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. ఇది వీఎంఆర్డీఏ ఆమోదించిన లే-అవుట్‌లో (ఎల్‌పీ నెంబరు 11/86) రోడ్డుగా ఉంది. క్షేత్రస్థాయిలో శారదా పీఠం కార్యాలయ భవనం, గెస్ట్‌హౌస్, స్వామీజీ పీఠం, తారు రోడ్డుతో ప్రవేశ గేటు అందులో ఉన్నాయి. సర్వే నెంబరు 90లో పోరంబోకు భూమి 72 సెంట్లు ఉంది. ఇందులో 22 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో రస్తాగా నమోదైంది. ఈ 22 సెంట్లలో ప్రస్తుతం పీఠం దేవాలయం, తారు రోడ్డు, సగం వరకు కమ్యూనిటీహాల్ భవనం ఉన్నాయి. 91/1 సర్వే నెంబరులో సర్కార్ పుంజ 2.96 ఎకరాలు, 91/3 సర్వే నెంబరులో 1.30 ఎకరాలుంది. ఈ రెండింటి పరిధిలో 16 సెంట్లు వీఎంఆర్డీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలంగా ఉంది. ఇందులో ప్రస్తుతం విద్యార్థులకు, టీచర్లకు వసతి గృహంతోకూడిన వేదపాఠశాల ఉన్నాయి. సర్వే నెంబరు 91/9లో 81 సెంట్లు సర్కార్ పుంజ ఉండగా, అందులో 41 సెంట్లలో 3 దేవాలయాలు, సగం కమ్యునిటీ హాల్ నిర్మించి పీఠం ఆధీనంలో ఉన్నాయి.విశాఖలో 300 కోట్లు విలువజేసే భూమిని రూ.15 లక్షలకు శారదాపీఠానికి గత ప్రభుత్వం అప్పగించింది. మార్కెట్ విలువ వసూలు చేయాల్సి ఉన్నా తక్కువ ధరకే కట్టబెట్టారు. ఎకరా రూ.1.5 కోట్లు విలువ ఉండగా కేవలం రూ.1 లక్షకే శారదా పీఠానికి భూములను కేటాయించింది. భూముల కేటాయింపులకు జీవీఎంసీ ఆమోదం పొందలేదు. ఎన్వోసీ కూడా తీసుకోలేదు. వేద పాఠశాల కోసం భూములు తీసుకుని వాణిజ్య అవసరాల కోసం అనుమతి కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక శారదా పీఠానికి అక్రమంగా ఇచ్చిన భూములు రద్దు చేసింది.

# నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

**పెన్ పవర్ డెస్క్:**నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది.

తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

# వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో అమలు చేయం

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ ప్రాంతాలలో నిరసనకారులు ఆందోళనలు నిర్వహించి రోడ్లను దిగ్బంధించారు. వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు.ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ స్పందిస్తూ, ప్రతి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడేవారు సమాజానికి ప్రమాదకారులని, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగవద్దని సూచించారు.మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్యం అని ఆమె అన్నారు.

శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ చట్టాన్ని తాము చేయలేదని, వ్యతిరేకిస్తున్నవారు కేంద్ర ప్రభుత్వం వద్ద సమాధానం కోరాలని ఆమె సూచించారు. వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని స్పష్టం చేశారు.

# ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ.. నా దగ్గర ఆధారాలున్నాయి

- మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టులో చాలా పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఇదిలా ఉండగా అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ ఈవీఎంల పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ అని.. మళ్ళీ బ్యాలట్ పేపర్ వినియోగంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని ఆమె అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న తులసి గబ్బార్డ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల భద్రత లోపాల గురించి ఆధారాలతో సహా వివరించారు తులసి గబ్బర్డ్ .2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో అప్పటి సైబర్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్ క్రెమ్స్ చర్యలపై దర్యాప్తు జరపాలని ట్రంప్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతి రోజే అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా.. తులసి గబ్బర్డ్ వ్యాఖ్యలను ఖండించిన భారత ఎలక్షన్ కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది.. ఇండియాలో వాడుతున్న ఈవీఎంలు ఒక సాధారణ కాలిక్యులేటర్ తరహాలో పనిచేస్తాయని.. వీటిని ఇంటర్నెట్, ఇన్ఫ్రారెడ్‌కు అనుసంధానం చేయడం సులభం కాదని స్పష్టం చేసింది ఈసీ. కాబట్టి.. ఈవీఎంలు హ్యాకింగ్ కు గురికావడం అసాధ్యమని తేల్చి చెప్పింది ఈసీ.

# ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో కూడా అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఫిల్మ్ క్లబ్ లో 15 వందల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

ఫిల్మ్ క్లబ్ కు భూమి కేటాయించి భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని గంటా చెప్పారు. వైజాగ్ కు సినీ పరిశ్రమ రావాలని అందరూ కోరుకుంటున్నారని తెలిపారు. సినీ పరిశ్రమకు వైజాగ్ ఒక సెంటిమెంట్ ప్రాంతమని చెప్పారు. విశాఖకు రావడానికి సినీ పెద్దలు కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వైజాగ్ ను ఫిల్మ్ హబ్ గా తయారు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు.

# దేశ చరిత్రలో సంచలనం.. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు..

- మొదటి పేజీ తరువాయి

ఆమోదించిన బిల్లులను 2020 నుంచి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి పెండింగ్ లో పెడుతూ వస్తుండటం తెలిసిన విషయమే. చివరికి సుప్రీం కోర్టు తీర్పుతో పది బిల్లులను చట్టాలుగా మార్చుతూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది తమిళ ప్రభుత్వం. రాష్ట్ర శాసన సభ తీర్మానించి పంపిన బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ తనవద్దే పెట్టుకోవడం చట్ట విరుద్ధం అని గత వారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ ఎస్.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం గవర్నర్ చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసింది. “శాసనసభ పంపిన బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతి సిఫారసు కోసం ఉంచడం చట్ట విరుద్ధం. గవర్నర్ ఆమోదించకుండా పెట్టిన బిల్లులు క్లియర్ అయినట్లుగా పరిగణించవచ్చు. అసెంబ్లీ రెండో సారి తీర్మానం చేసి పంపిన నాటి నుంచే చట్టాలుగా నోటిఫై చేయవచ్చు”నని ఆదేశించింది. ఈ తీర్పుతో పెండింగ్ లో ఉన్న ఈ బిల్లులను చట్టాలుగా నోటిఫై చేసే సదుపాయం కల్పించింది సుప్రీం కోర్టు. సుప్రీం ఆదేశాల మేరకు ఈ పది బిల్లులను 2023, నవంబర్ 18 నుంచి అధికారింగా చట్టాలుగా మారినట్లు అయ్యింది. ఈ పది బిల్లులలో కీలకమైనది యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) నియామకానికి సంబంధించినది. దీనిపై సీనియర్ అడ్వకేట్, డీఎంకే రాజ్యసభ ఎంపీ పి.విల్సన్ స్పందిస్తూ.. పది బిల్లులు చట్టాలుగా అమలులోకి వస్తున్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తి స్టేట్ యూనివర్సిటీలకు ఛాన్స్?లర్ గా ఉంటారని, గవర్నర్ రవి తొలగించబడతారని అన్నారు. అదే విధంగా ఇకనుంచి వైస్ ఛాన్స్?లర్ ల నియామకంలోనూ గవర్నర్ జోక్యం తగ్గుతుందని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో పది బిల్లులను చట్టాలుగా నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేసింది తమిళనాడు డీఎంకే ప్రభుత్వం. ఈ సందర్భంగా “సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం” అని సీఎం స్టాలిన్ అన్నారు. అసెంబ్లీ పంపిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా పంపడంతో.. మరోసారి అసెంబ్లీ తీర్మానం చేసి పంపినా కూడా ఆమోదించకపోవడం దారుణమని అన్నారు. ఇది అన్ని రాష్ట్రాల విజయంగా ఆయన అభివర్ణించారు. తమిళనాడులో బిల్లుల విషయంలో పెద్ద రాజకీయ యుద్ధమే నడిచింది. అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన బిల్లులను రెండు సార్లు వెనక్కి పంపారు గవర్నర్ రవి. దీంతో మరోసారి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపగా వాటిని ఆమోదించకుండా తన వద్దే ఉంచుకుని ఆ తర్వాత రాష్ట్రపతికి సిఫారసు చేశారు. దీనిపై తమిళనాడు ప్రభుత్వం ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు వెళ్లగా.. బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి మూడేండ్లు ఎందుకు పట్టిందని సుప్రీం కోర్టు ఆగ్రహం వక్తం చేసింది. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ ఇద్దరూ తేల్చుకోవాలని, లేదంటే తామే నిర్ణయం తీసుకుంటామని చెప్పింది. ఈ బిల్లులపై 2023లో సుప్రీంను ఆశ్రయించింది డీఎంకే ప్రభుత్వం. బీజేపీ ప్రభుత్వం నియమించిన గవర్నర్ రవి.. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వ విధానాలకు అడ్డుపడుతున్నారని, బిల్లులను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారని డీఎంకే ప్రభుత్వం ఆరోపించింది. దీనిపై ఈ వారం వాదనలలో భాగంగా సుప్రీం కోర్టు గవర్నర్ కు ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ కు మూడు ఆప్షన్స్ ఇచ్చింది. పంపిన బిల్లులను క్లియర్ చేయడం, ఆమోదించకపోవడం, లేదా రాష్ట్రపతికి పంపడం. అదే విధంగా ఈ మూడు ఆప్షన్లను అమలు చేసేందుకు గవర్నర్ కు నెల రోజుల గడువు మాత్రమే ఉంటుందని టైమ్ లైన్ కూడా విధించింది. ఈ గడువు లోపు నిర్ణయం తీసుకోకపోతే న్యాయపరమైన విచారణ ఉంటుందని సూచించింది. ఈ నిర్ణయంతో గవర్నర్ అధికారాలు తగ్గించినట్లు కాదని, గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సూచించింది.

# పులి అన్నావ్, తొడగొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లావు?

- మొదటి పేజీ తరువాయి

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు.

‘ఎక్కడికీ పారిపోనని చెప్పావ్ మరి ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదేం? పులిని అన్నావ్, తొడ కొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి పోయావు? పోలీసుల విచారణకు ఎందుకు హాజరుకావడంలేదు?’ అని ప్రశ్నించారు. పోలీసులు విచారణకు పిలిస్తే కాకాణి తప్పించుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. విచారణకు హాజరుకావచ్చు కదా అని సలహా ఇచ్చారు. ‘ఒకవేళ నువ్వు జైలుకు వెళ్తే అక్కడ నీ స్నేహితుడు వల్లభనేని వంశీ ఉంటాడు, పలకరించు’ అని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యంగ్యంగా అన్నారు.

# రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- మొదటి పేజీ తరువాయి

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది.రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది.గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు బిల్లులను ఆమోదించే, నిలిపివేసే లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం ఉంది. అయితే, గవర్నర్ బిల్లులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సదుద్దేశంతో వ్యవహరించకపోవడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. బిల్లులను పునఃపరిశీలించిన తర్వాత తిరిగి పంపినప్పుడు, గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని సూచించింది.

రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ పనిచేయాలని, ఒకసారి సభకు తిరిగి పంపిన బిల్లును రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపకూడదని కోర్టు పేర్కొంది. గవర్నర్ బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట గడువు లేనప్పటికీ, ఆర్టికల్ 200 గవర్నర్‌కు బిల్లులను ఆమోదించకుండా, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసే అధికారం ఇవ్వదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీని అన్ని హైకోర్టులకు, రాష్ట్రాల గవర్నర్ల కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.మంత్రి మండలి సలహా మేరకు బిల్లును నిలిపివేసినా లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపినా, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా బిల్లును నిలిపివేస్తే, గరిష్టంగా మూడు నెలల్లో తిరిగి పంపాలని పేర్కొంది. పునఃపరిశీలన తర్వాత బిల్లును సమర్పిస్తే, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో ఆమోదం తెలపాలని కోర్టు ఆదేశించింది.

శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంలో జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 2020 నాటి ఒక బిల్లుతో సహా 12 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## పాకిస్థాన్ లో భారీ భూకంపం

- మొదటి పేజీ తరువాయి

భూకంప తీవ్రత 5.8గా ఉంది. ఈ మధ్యాహ్నం ఒంటి గంటకు భూకంపం సంభవించింది. జమ్మూకశ్మీర్ వరకు భూప్రకంపనలు వచ్చాయి. ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. భూకంపం నేపథ్యంలో పాకిస్థాన్ లో రైళ్ల వేగాన్ని తాత్కాలికంగా తగ్గించారు. అన్ని రైలు సేవలు అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయి.

# జమిలి ఎన్నికలపై వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

**జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది ఉండదన్న వెంకయ్యనాయుడు**

**ఎన్నికల ఖర్చు కూడా ఆదా అవుతుందని వ్యాఖ్య**

**అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని విమర్శ**

జమిలి ఎన్నికల వైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జమిలి ఎన్నికలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు. ఒకే దేశం - ఒకే ఎన్నికపై తిరుపతిలో మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రసంగిస్తూ వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ ఎన్నికలను కొన్ని పార్టీలు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ కావడం సరికాదని వ్యాఖ్యానించారు.

## ఇంటర్ ఫలితాలలో నక్షత్ర సంచల ఫలితాలు




కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12: శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.జూనియర్ సీనియర్ ఇంటర్ విభాగం లో అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు జి.ప్రణతి 465 మార్కులు, ఎన్.పూజిత(సీనియర్ 990 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. 460 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 16 మంది, 450 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 31 మంది, 400 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 71 మంది సాధించినట్లు తెలిపారు. 980 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 4 మంది, 970 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 28 మంది, 950 కి పైగా మార్కులు సాదించిన మా విద్యార్థులు 40 మంది సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యాసంస్థకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు, తల్లిదండ్రులు వారి శ్రేయోభిలాషులకు ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన మా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యములకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్లు పి. శ్రీనివాసులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తోకల నూతన గృహప్రవేశానికి హాజరైన ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** హైదరాబాదు చందానగర్‌లో కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తోకల నరసింహం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ హాజరయ్యారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రతిభ బాలికల కళాశాల అద్భుత ఫలితాలు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** ఈ సంవత్సరం విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీ ప్రతిభ బాలికల కళాశాల-కందుకూరు విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు అని శ్రీ ప్రతిభా విద్యాసంస్థల సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. మొత్తం 44 మంది విద్యార్థులతో ఈ విజయాన్ని సాధించిన ఈ కళాశాల, ఉత్తమ ఫలితాలతో విద్యా రంగంలో తమ స్థానం మరింత బలంగా చాటుకుంది అని అన్నారు.

**ఎంపీసీవిభాగంలో అగ్రశ్రేణిలో నిలిచిన విద్యార్థులు :** అంద్ర దీపికా 470కు గాను 464 మార్కులు, నూకతోటి వాణి 463 మార్కులు, సోలస శ్రీలక్ష్మి-463 మార్కులు, కొండ సుహాసిని-460 మార్కులు, వెన్నపూస ఇశ్వర్య -460 మార్కులు, కొంగలవీటి దివ్యశ్రీ- 458 మార్కులు,గుంటుపల్లి భావన-451 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు.

**బైపిసి విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించినవారు :** దేవండ్ల పూజిత-440 మార్కులకు గాను 433 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శనం, సంస్థ యాజమాన్యం ప్రోత్సాహంతో వచ్చిన ఈ ఫలితాలు స్ఫూర్తిదాయకం అని జయప్రకాష్ నారాయణ తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కందుకూరు నారాయణ కాలేజీ ప్రభంజనం



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** స్థానిక కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని నారాయణ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో టౌన్ ఫస్ట్ సాధించి నభూతో న భవిష్యతి అన్న రీతిగా మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో టౌన్ ఫస్ట్ సాధించిన మా విద్యార్థులు షేక్ రైజ 990 మార్కులు, శరణ్య 989 మార్కులు గీతిక 989 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్యామ్ 461 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు నారాయణ పాఠశాలల జీఎం విజయ భాస్కర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కాలేజీ ప్రిన్సిపల్ సుధాకర్ నాయుడు, నారాయణ ఒలంపియాడ్ స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎస్కేఎం సుభాని , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# అద్భుత ఫలితాలు సాధించిన శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల








కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12: శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు అని శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు శ్రీరామ వెంకట సాయిచరణ్ 470 మార్కులకు గాను 465 మార్కులతో టౌన్ ఫస్ట్, 463 మార్కులతో పటాన్ రుషినా సుల్తానా సాధించినట్లు తెలిపారు. సీఈసీ విభాగమునందు 500 మార్కులకు గాను 455 మార్కులతో టౌన్ ఫస్ట్ వేమూరు సాయి వైభవి సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగము నందు 1000 మార్కులకు గాను 989 మార్కులతో తటవర్తి దుర్గా లక్ష్మీ తులసి టౌన్ ఫస్ట్, బైపిసి విభాగము నందు 1000 మార్కులకు గాను 984 మార్కులతో షేక్ ఇసాక్ టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. సిఇసి విభాగమునందు 1000 మార్కులకు గాను 935 మార్కులతో తన్నీరు పద్మావతి టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. 450 మార్కులు పైన సాధించినటువంటి మా విద్యార్థులు 24 మందిపై అద్భుత ఫలితాలు సాధించినటువంటి మా విద్యార్థిని,విద్యార్థులకు విద్యాసంస్థల కరస్పాండెంట్ సిహెచ్. రామకృష్ణారావు , గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్, భరద్వాజ్ , శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వి.ఉషా చంద్రిక, జి1 క్యాంపస్ డీన్ పాతూరి వెంకటేశ్వర్లు,,జి2 క్యాంపస్ డీన్ అయినంపూడి వెంకటేశ్వర్లు , శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాస రావు, అధ్యాపక, అధ్యాపకేతర తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# పేద ప్రజల ఆపద్బాంధవుడు చంద్రబాబు

### 13 మంది లబ్ధిదారులకు 13.52 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 : కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 13 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1352070 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పాలిట ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చాక వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి ద్వారా చెక్కులు తీసుకుని లబ్ధిదారులు మా ఆరోగ్య సమస్యల స్పందించి ఇంత మొత్తములో చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీపై భూమన వ్యాఖ్యలు అహేతుకం

### టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలి : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, టీటీడీలో గోవుల మృతిపై భూమన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అహేతుకమని, ప్రజలను దారితప్పించేలా ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో వెంకటేశ్వర స్వామి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని గత ప్రభుత్వం టీటీడీ చైర్మన్‌గా నియమించడం దురదృష్ట కరమని తెలిపారు. ఇప్పుడు కూడా ఏదో జరుగుతుందంటూ కల్పిత కథనాలతో మీడియా ముందుకు రావడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి చెందిందని,. ప్రస్తుతం టీటీడీ పాలకమండలి నేతృత్వంలో తిరుమలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట దిగజార్చారని, భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీలో కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం డాలర్లు మాయం చేయటం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని, కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలను కూడా దారి మళ్ళించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకర్ రెడ్డిదని విమర్శించారు. మా పార్టీకి చెందిన కార్యకర్త కిరణ్ ఆడవారిపై అసభ్యకరమైన మాటలు మాట్లాడినందుకు వెంటనే చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధత గల నాయకుడని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ అనంతపురంలో పోలీసులను విమర్శించిన తీరును కూడా ఆయన తప్పుబట్టారు. వైసీపీ పాలన నైతికంగా విఫలమైందని, అందుకే గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమైందని ఇంటూరి వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ సింగిల్ డిజిట్‌కు ఆ పార్టీ దిగజారుతుందని ఆయన జోస్యం చెప్పారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు సమర్థవంతంగా వినియోగించి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, రాయలసీమ మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ధ్యేయమని, టీడీపీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందని ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సాయిబాబా ప్రభంజనం



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** శనివారం ప్రకటించిన జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో సాయిబాబా ఐఐటి జేఈఈ మెడికల్ అకాడమీ విజయభేరి మోగించింది. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జూనియర్ ఎంపీసి విభాగంలో 470 కి 465 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిన మహాదేవ నాయుడు విద్యార్థిని కళాశాల చైర్మన్ గొర్రెపాటి రామారావు , కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాసులు అధ్యాపక బృందం అభినందించారు. 460 పైగా సాధించిన మా విద్యార్థులు 6మంది 400 పైగా సాధించిన మా విద్యార్థిని విద్యార్థులు 46 మంది వీరందరికీ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## సంతమాగులూరు మండలం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కంచర్ల



**సుబ్బారావు పెన్ పవర్, ఏప్రిల్ 12, అద్దంకి:** నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ కమిటీ నూతన ఎన్నిక శనివారం జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షునిగా ఏల్చూరు గ్రామానికి చెందిన కంచర్ల సుబ్బారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శిగా షేక్ కలేషా వలి, ట్రెజరర్ గా మొగిలి సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా షేక్ నాగుర్ వలి, కార్యవర్గ సభ్యులుగా బాలాంజనేయులు, శేషు , ఖాదర మస్తాన్లను మండల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది. ఈ సమావేశంలో నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న కంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ మండలంలోని పాత్రికేయుల విషయంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కృష్ణారెడ్డి,ఆంజనేయులు, ఓర్సు కొండలు,అంగలకుదిటి కోటేశ్వరరావు, భీమవరపు మారుతి సుబ్బారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల విజయభేరి






కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 : శనివారం విడుదలైన ఏపీ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో టౌన్ ఫస్ట్ 470 మార్కులకు గాను సాయి రూప 465,కార్తీక్ నాయుడు (465), హర్షిత్ చౌదరి (465),లోకేష్ (465), ముస్తాక్ (464), కోటేశ్వరరావు (464), జయలక్ష్మి (464),శశికళ (464), మాధుర్య (464),అఖిల (464), వాసవి (464) అత్యుత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో టౌన్ ఫస్ట్ కనిజ్ ఫాతిమా 440 మార్కులు గాను 434 మార్కులు సాధించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ ఇంటర్ లో 460 కి పైగా మార్కులు 44 మంది సాధించారు అని తెలిపారు.






సీనియర్ ఎంపీసీ విభాగంలోజబీర్ సుల్తాన్ 1000 మార్కులకు గాను 988, మురళి - (988),తేజస్విని (987), హర్షిత (987),పార్థు (987), జాహ్నవి (987) సాధించారని తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో రుఖియా- 984 సుహానాసుల్తానా- 983 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ లో 980 కి పైగా మార్కులు 27 మంది సాధించారు అని తెలిపారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడమే కాకుండా అత్యధిక ఉత్తీర్ణత శాతం బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు సాధించారు అని తెలిపారు.ఇంతటి అసాధారణ ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను,కృషి చేసిన ఉపాధ్యాయులను చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్,తదితర సిబ్బంది ప్రత్యేకం గా అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### సాధారణ విద్యార్థులతో అసాధారణ మార్కులు సాధించిన శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులు




**కావలి పెన్ పవర్ - ఏప్రిల్12 :** కావలి పట్టణంలోని శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ల్లో విజయ భేరి మోగించారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో కావలి పట్టణంలోని ఉదయగిరి రోడ్డు మున్సిపల్ ప్లాట్స్ వద్ద ఉన్న శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో సయ్యద్ హాఫిజునిస్స బేగం 977/1000 మార్కులు సాధించగా, ద్వితీయ స్థానంలో షేక్ సహన రెహామాన్ 961/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో దామ మాలతి 455 /470 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసిలో బొక్క తను 365/440 మార్కులు సాధించారు. జూనియర్ సీఈసీలో కోవూరు యసారి 471/500 మార్కులతో విజయం సాధించారు. పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ పి.జానకిరామ్ అభినందించారు ఈ సందర్భంగా పి.జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలలో నిలబెట్టడమే కళాశాల ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ బెజవాడ రవికుమార్, హరి నారపరెడ్డి మరియు మాల్యాద్రి ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ లీకేజీ ఘటనపై ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరా



**తోటపల్లి గూడూరు, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** తోటపల్లి గూడూరు మండలం వరక విపూడి పంచాయతీ పరిధి లోని అనంతపురంలో ఉన్న వాటర్ బేస్ రొయ్యల ప్రాసె సింగ్ ప్లాంటు అమ్మోనియా గ్యాస్ లీకైన ఘటనపై ఆరా తీసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి. అధికారులతో పాటు టీపీ గూడూరు మండల టీడీపీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న సోమిరెడ్డి. గ్యాస్ లీకేజీ ప్రభా వం స్వల్పమేనని, అది కూడా ప్లాంటు వరకే పరిమితమైందని, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదని వివరించిన నాయకులు. అమోనియా గ్యాస్ ప్రభావంతో అస్వస్థతకు గురైన వాటర్ బేస్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి.

## పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం : యాదవ శ్రీనివాసులు



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్12 :** శనివారం వగ్గంపల్లి ఎస్టీ అంగన్వాడీ కేంద్రంలో" పోషణ పక్వాడ కార్యక్రమం ఏడవ జాతీయ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ రమా శ్రీనివాసులు, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య లు పాల్గొని పోషణ పక్వాడా "లోగో"ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారమును లబ్ధిదారులకు పంపిణీ చేసి, అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలని యారవ రమా శ్రీనివాసులు అన్నారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వరకు మధ్య ఉన్న 1000రోజులు చాలా ముఖ్యమైనవి తల్లి బిడ్డకు అందించే పోషణ మరియు ఆరోగ్య సంరక్షణ గురించి అంగన్వాడి కేంద్రంలో ప్రదర్శించిన పోషకాలను గురించి, రక్తహీనతకు గురైన వారు తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించారు. బాలికలకు 18 సంవత్సరములు నిండే వరకు వివాహం చేయకూడదని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాలికల పట్ల వేధింపులు గురించి అవగాహన కల్పించారు. బంగారు బాల్యం, బాల్యవివాహాల నిర్మూలనపై అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి .వెంకటేశ్వర రెడ్డి, షేక్. రసూల్, సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సభ్యులు, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో ప్రైవేట్ స్థలాలు ఆక్రమణ అన్యాయం

### మాపై కక్షతోనే మా స్థలాన్ని మాత్రమే కొలుస్తున్నారు : మాదాల మాల్యాద్రి



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** అభివృద్ధి పేరుతో ప్రైవేట్ స్థలమును స్వాధీనం చేసుకోవాలని మున్సిపాలిటీ అధికారుల చర్యలు దుర్మార్గంగా ఉన్నాయని బాధితులు మాదాల మోహన్ రావు, మాల్యాద్రి లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు రోడ్డు జంక్షన్ లో సర్కిల్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించారని చెప్పారు. అయితే తమ స్థలంలో మార్కింగ్ వేయటంతో మాదాల మోహన్ రావు మున్సిపల్ అధికారులను అడగగా సమాధానం ఇవ్వలేదని వెల్లడించారు. దీంతో కందుకూరు కమిషనర్ ని వివరణ అడగగా పైనుంచి ఒత్తిడి ఉందని తాము ఏమి చేయలేమని చెప్పారన్నారు. దీంతో మేము హైకోర్టును ఆశ్రయించామని వెల్లడించారు.

హైకోర్టు జడ్జి మున్సిపల్ అధికారులను అడగగా మేము ఎటువంటి మార్కింగ్ ఇవ్వలేదని ఏదైనా ల్యాండ్ అక్విజేషన్ అవసరమైతే నోటీసు ఇచ్చి ప్రొసీజర్ ప్రకారం ముందుకు వెళ్తామని వివరణ ఇచ్చారన్నారు. కొన్ని రోజుల అనంతరం మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహిస్తున్నట్లు నోటీసు అందించారని తెలిపారు. 28 మార్చి 2025న కోఆర్డినేట్స్ దొరకలేదని చెప్పారన్నారు. అదేవిధంగా 29 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు అదే మాట చెప్తూ వచ్చారని వివరించారు 10 ఏప్రిల్ తేదీన సర్వే చేపడతామని మున్సిపల్ అధికారులు మరల నోటీసులు అందించారని వెల్లడించారు. అధికారులు బౌండరీలు తప్పుగా వేయటంతో తాము అబ్జెక్షన్ చెప్పామని, మరలా సరైన కొలతలు చూడగా మా భూమి హద్దులు వరకు కరెక్ట్ గా వచ్చిందని చెప్పారు. కానీ అధికారులు కోఆర్డినేట్స్ చేసి వారి ఇష్టానుసారంగా హద్దులు నిర్ణయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కొలతలకు అభ్యంతరం తెలపడంతో నాలుగు జీపులలో పోలీసులతో వచ్చి బలవంతంగా మార్కింగ్ ఇచ్చారని బాధను వ్యక్తపరిచారు. దీంతో తాము నెల్లూరు ఉన్నతాధికారి దృష్టి తీసుకెళ్లి రీ సర్వే కోసం అర్జీ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. తమకు మున్సిపాలిటీ నిర్వహించిన సర్వేను అందించాలని కమిషనర్ కు అర్జీ ఇవ్వగా సర్వే రిపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. అంతేకాకుండా ఏప్రిల్ 11 తేదీన రాత్రి 10: 30 నిమిషాలకు మున్సిపల్ సిబ్బంది వచ్చి నోటీసులు ఇవ్వటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తాము నోటీసు తీసుకోమని చెప్పడంతో మరుసటి రోజు ఉదయం వచ్చి మార్కింగ్ చేసిన స్థలంలో మీ సామగ్రి తొలగించాలని లేదంటే తాము తొలగిస్తామని చెప్పారని వివరించారు. తాము రీ సర్వే అప్లై చేసుకున్నామని మాకు కొంత గడువు ఇవ్వాలని కోరినప్పటికీ అధికారులలో స్పందన కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మేము అడిగిన ప్రశ్నలకు మునిసిపల్ అధికారులు సమాధానం చెప్పకపోగా మా స్థలం ఆక్రమించే ప్రయత్నం చేయటం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. తాము మొదటి నుంచి టిడిపి పార్టీ వారమని మా పై ఎందుకు ఇంత కక్ష పెంచుకొని ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. రోడ్డుకు నాలుగు వైపులా సమానంగా కొలతలు వేయకుండా కేవలం మా స్థలంలోనే కొలతలు వేయడంలో ఆంతర్యం అర్థం కావడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ నాంచారయ్య, మాదాల రవీంద్ర, మాదాల నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

### ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన

## శ్రీ చైతన్య విద్యార్థుల్ని అభినందించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్యపాఠశాల విద్యార్థుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. ఐ.ఎన్.టీ.ఎస్.ఓ లెవల్-2 ఒలంపియాడ్ పరీక్షల్లో గ్రాండ్ ప్రైజ్ సాధించిన మీనా హర్షిత, మొదటి బహుమతి పొందిన భైరా యశ్వంత్ లు, వారి తల్లిదండ్రులు శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిశారు. చిన్నారుల ప్రతిభ గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి,.. చిన్నవయసులో అద్భుత మేథస్సుతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారని వారిని మెచ్చుకున్నారు. విజేతలైన విద్యార్థుల తల్లిదండ్రుల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించి, పిల్లల్ని బాగా చదవించి ఉన్నత స్థానాల్లో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎన్.అంజయ్య, జీ.అప్పాజీ, కే.శ్రీనివాస్, బి.మహేష్, యన్. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ బేస్ గ్యాస్ లీకేజీ ఘటనపై టీడీపీ నేతల ఆరా



**తోటపల్లి గూడూరు (పెన్ పవర్ ) ఏప్రిల్ 12 :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనల మేరకు టీపీ గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ అనంతపురంలోని వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్ ను సందర్శించిన టీడీపీ నేతలు. వాటర్ బేస్ కంపెనీ ప్రతి నిధులతో పాటు పోలీసులు, వైద్యాధికారితో మాట్లాడిన నాయకులు. ప్లాంటు ఆవరణలోని అమోనియా పైపు లైను వాల్వ్ వద్ద లీకేజీతో ఘటన జరిగిందని, వెంటనే అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పిందని, 8 మంది అస్వస్థతకు గురికావడం. స్వల్పంగా గాయపడటం జరిగిందని, అందరూ కోలుకుని డిశ్చార్జి అయ్యారని వివరించిన కంపెనీ ప్రతినిధులు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కంపెనీ ప్రతినిధులకు టీడీపీ నేతల సూచన. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, విజయ డెయిరీ డైరెక్టర్ కోడూరు చిన బాబిరెడ్డి, నెల్లిపూడి సుధాకర్, సన్నారెడ్డి రాంమోహన్ రెడ్డి, కొణతం రఘుబాబు, ఆవుల మునిరత్నం, మాగుంట రమణారెడ్డి, మండపం కృష్ణ, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, హరిరెడ్డి, జీవా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సీజన్ వరకు సాగునీటి సంఘాలు అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ - వేసవి పూర్తయ్యే నాటికి అందుబాటులోకి పంట కాలువలు
- ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ గేట్లు విరగొట్టారు - కూటమి అధికారంలోకి వచ్చాక గుండ్లకమ్మలో 3 టీఎంసీల నీటి నిలువ
- గుండ్లకమ్మలో 20 లక్షల చేప పిల్లలతో ఎందరికో జీవనాధారం





**పెన్ పవర్, ఏప్రిల్ 12, అద్దంకి :** వేసవి కాలం పూర్తయి, వ్యవసాయ సీజన్ వచ్చే నాటికి పంట కాలువలకు పూడికతీతలు, మరమత్తుల పనులు పూర్తి అయ్యేలా చూసి రైతులకు అందుబాటులోకి తేవాలని సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం లోని బల్లికురవ మండలం నక్కబొక్కలపాడు గ్రామంలో శనివారం జరిగిన ఈర్ల గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేద్యం ప్రారంభించే సమయానికి అన్నదాతకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా పంట కాలువలను అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సాగునీటి సంఘాల సభ్యులకు స్పష్టం చేశారు. గుండ్లకమ్మ చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు రైతాంగాన్నీ కాపాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని ఆయన విమర్శించారు. ప్రజలు, రైతుల బాధలు పట్టించుకోని వైసీపీ నేతలు గుండ్లకమ్మలో నీరు లేకుండా చేసి కోట్లాది రూపాయిల విలువైన ఇసుకను దోపిడీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గుండ్లకమ్మ మరమత్తుల కోసం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. రైతులు, ప్రజల మేలు కోరే కూటమి ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్ట్



మరమత్తులు పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన గేట్లు పెట్టించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అదే విధంగా మూడు టీఎంసీల నీటిని నిలువ చేయడంతో పాటు అందులో 20 లక్షల చేప పిల్లలను గుండ్లకమ్మలో వదిలామని వివరించారు. దీని ద్వారా జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా కాలువల మరమత్తులు, పూడికతీత పనులు పూర్తయ్యే వరకు నీటి సంఘాల సభ్యులు అప్రమత్తంగా ఉండి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. సంఘాల సభ్యులతో సమావేశం అయిన తరువాత జె.పంగులూరు మండలం కశ్యాపురంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ జయ ఆగ్రో ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు , సాగునీటి సంఘాల అధ్యక్షులు,సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 12 :** హైదరాబాదు చందానగర్‌లో కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తోకల నరసింహం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి కార్యక్రమం

### నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరియు ఇంజినీరింగ్ రంగంలో ఆయన చూపిన విశిష్టతకు భారత దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుంది అన్నారు. ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శం కావలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయన కంటూ ఒక ప్రత్యేక స్థానం :** విశాఖపట్నం ఓడరేవును సముద్రపు కోత నుంచి కాపాడారు.తిరుమల ఘాట్ రోడ్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. హైదరాబాద్‌ను వరదలు ముంచెత్తుతున్న సమయంలో నిజాం ఆహ్వానం మేరకు నగరానికి వచ్చారు. మూసీ, ఈసీ నదుల మీద ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారు. ఫత్తర్‌గట్టి నిర్మాణానికి కృషి చేశారు. ఏథెన్, కొల్హాపూర్, ధార్వాడ్, బీజాపూర్ మొదలగు పట్టణాలకు మంచినీటి పథకాలను రూపొందించారు.ఆయన కట్టిన ఆనకట్టలు, భవనాలు, ఓడరేవులు, వంతెనలు, ఘాట్ రోడ్లు నేటికీ సజీవంగా ఉన్నాయి. ఆయనే భారతదేశ అత్యున్నత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైసెన్సుడ్ ఇంజనీర్స్ కూడా పాల్గొని నివాళులర్పించారు.

## టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని తప్పుడు ప్రచారం చేస్తున్న భూమన

### తిరుమలలో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను, అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కాపాడుతున్నది కూటమి ప్రభుత్వం : చేజర్ల




**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు - ఏప్రిల్12 :** టీటీడీ గోమరణాలపై భూమాన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాలను ఖండిస్తూ శనివారం నెల్లూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పత్రికా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించి ఆఖరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడి తిరుమల చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వ హయంలో అక్రమాలు జరిగాయి అని అన్నారు. తిరుమల పవిత్రత మంట గలిపి సామాన్య భక్తులను గాలికొదిలి వీఐపీ సేవలో తరించి బ్రేక్ దర్శనాలను కూడా అమ్ముకున్న ఘనత వైసిపి ప్రజా ప్రతినిధులదే అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. అదేవిధంగా వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి ఈ విచారణ కారణంగా నాడు వైసిపి నాయకులు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి అని వాటి నుండి దృష్టి మార్చడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దృష్ప్రచారం చేస్తున్నారు అన్నారు. టిటిడి గోశాలలో గోవులు సంరక్షణ కొరకు 260 మందికి పైగా సిబ్బంది పనిచేస్తూ , గోశాలలో ఉన్న 2668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు అన్నారు. తిరుమల లో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను,అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది అని దీనితో కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వస్తుండటంతో దానిని చూసి ఓర్వలేక వైసిపి పార్టీ భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో అనేక కుట్రలు చేస్తున్నారని అన్నారు. నాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తుంది అని సర్వ దర్శనం చేసుకొనే భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా అనేక చర్యలు చేపట్టి ఉచిత అన్నదానం లో వడ్డించే భోజనం విషయంలో గాని, ప్రసాదాలు లో గాని నాణ్యతా ప్రమాణాలు మెరుగు పడ్డాయని అన్నారు. భూమన కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వ దర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలన లో తిరుమల ఎలా ఉందో భక్తులే చెపుతారు అన్నారు.

## కాణిపాకం స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్‌కి విరాళం



**కాణిపాకం/పెన్ పవర్/ఏప్రిల్ 12 :** కాణిపాకం స్వామివారి అన్నదానంకి విరాళం కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం 1,05,000 రూపాయలు, దాత శివప్రసాద్, వారి కుటుంబ సభ్యులు విజయనగరం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసి దేవస్థానం ఈఓ పెంచల కిషోర్ తదితరులు ఉన్నారు.

## మొదటి ర్యాంకులు సాధించిన అక్కా చెల్లెళ్ళు





**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఏప్రిల్ 12:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అక్కాచెల్లెళ్లకు ప్రథమ ర్యాంకులు వచ్చాయని జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బోరాగం సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం హెచ్ ఈ సి గ్రూపులో గడ్డం తులసి కి 825 మార్కులు, ప్రథమ సంవత్సరం హెచ్ఈసి చదువుతున్న గడ్డం పూజ కి 449 మార్కులు సాధించి ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు కళాశాలకి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 48%, రెండో సంవత్సరం 73% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. గడ్డం తులసి, గడ్డం పూజలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గ్రామస్తులు, అభినందించారు.

## అభయాంజనేయ స్వామి దయ వల్ల క్షేమంగా ఇంటికి చేరిన మార్క్ శంకర్

మావులూరి దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :**తమ అభిమాన నాయకుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఇష్టదైవమైన శ్రీ అభయాంజనేయ స్వామి దయవల్ల మార్క్ శంకర్ ప్రమాదం నుంచి బయటపడి క్షేమంగా ఇంటికి చేరారని జనసేన నాయకులు మావులూరి రాగిణి సురేష్ నాయుడు అన్నారు. శనివారం చైత్ర శుద్ధ పౌర్ణమి శ్రీ హనుమత్ విజయోత్సవం(హనుమాన్ జయంతి) సందర్భంగా మావులూరి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ అభియాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మావులూరి దంపతులు మాట్లాడుతూ ఇటీవల సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలపాలై అభయాంజనేయస్వామి దయవల్ల క్షేమంగా ఇంటికి చేరిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఆ అభయాంజనేయ స్వామి దయ చేసి సంపూర్ణ ఆరోగ్యం దయచేయాలని వేడుకుంటూ అభయాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులతో పూజలు నిర్వహించినట్లు జనసేనపార్టీ నాయకులు మావులూరి రాగిణీ సురేష్ నాయుడు దంపతులు తెలిపారు.

## పార్కుకి శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :**కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేట ఎఫ్. సీ.ఐ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న పార్క్ కి రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ శంకుస్థాపన చేశారు. సుమారు 45 లక్షల జెమిని ఆయిల్స్ వారి సీఎస్అర్ నిధులతో పార్క్ కి శంకుస్థాపన చేసి నిర్మాణం చేపడుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణం తో పాటు పార్క్ లు అభివృధి చేస్తున్నామని తెలిపారు.చాలా చోట్ల శివారు ప్రాంతాల్లో చెట్లు ఉండే చోట బహిరంగంగా మద్యం సేవిస్తూ,గంజాయి సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని,బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెట్లను తొలగించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెమిని కంపెనీ అధికారులు,కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసులు ఉపసంహరించుకోవాలి




**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి రాజ్యాంగం ఇచ్చిన హక్కును సుప్రీంకోర్టు తీర్పు ను గౌరవించాలి, జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్, పల్నాడు జిల్లా మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ మరియు ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, శనివారం చింతలపూడిలో జర్నలిస్టులు గళ మెత్తారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే అజాద్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ,అంతేకాక అక్టోబర్ 24 11వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ.జస్టిస్ హృషికేష్,గౌ. జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని అజాద్ గుర్తు చేశారు.కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై సాక్షి ఎడిటర్ పై,ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కైకలూరు లో న్యూస్ రైట్ పత్రికా ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ %ం౧% అమీర్ పాషా,ప్రసాద్ రెడ్డి ముతేశ్వరరావు, కృపావరం గంధం నాగేశ్వరరావు ,మూర్తి, ఖలీల్, సంజయ్, సురేష్,రజినీ,కిషోర్, సుధాకర్ ,వెంకట్ ,శివ ,బాలు పాషి ,సునీల్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డిగూడెంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ వారు ఉక్కు పాదం






**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %ఙ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %ఙ% ఎక్సైజ్ ఆఫీసర్ (డి పి ఈ ఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భూక్యా గోపి, అను వ్యక్తి కు సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న వంద లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,రెండు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు అదే గ్రామము నకు చెందిన ఇస్లావతు దివ్యా కు సంబంధించిన రెండు ప్లాస్టిక్ డ్రమ్ములలో ఉన్న రెండు వందల లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , సదరు మహిళ పై పరారీ కేసు నమోదు చేయడమైనది, ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు ,అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు, ఈ యస్ టీ యఫ్ ఏలూరు ఎస్.ఐ యమ్ డి.ఆరిఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ లో సత్తా చాటిన చింతలపూడి శ్రీ చైతన్య విద్యార్థులు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి శ్రీ చైతన్య విద్యార్థులు ఐ. ఎన్ .టి .ఎస్. ఓ .సెకండ్ లెవెల్ లో అత్యుత్తమ ప్రతిభ చూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 249 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారని, వీరిలో మొదటి బహుమతిగా ఆరవ వ తరగతికి చెందిన సయ్యద్ జోయా మన్నహ ట్యాబ్ గెలుచుకుందని, రెండవ బహుమతిగా స్మార్ట్ వాచ్ గెలుచుకున్నవారు సి5 కైలాష్ , ఏడవ తరగతికి చెందిన అడపా రేణుక ఇంకా ముగ్గురు మూడవ బహుమతి, నలుగురు నాలుగవ బహుమతి, నలుగురు ఐదవ బహుమతి,
ఎనిమిది మంది ప్రత్యేక బహుమతులు, 93 మంది కన్సలేషన్ బహుమతులు, 26 మంది గోల్డ్ మెడల్స్, 108 మంది గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నారని ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. విద్యార్థుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎం.ఈ.ఓ ఎస్. కిరణ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభను వెలికి తీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య సంస్థల విద్యా ప్రణాళికను, యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, ప్రశంసించారు. విద్యార్థులను, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఎ.జి. ఎం.శ్రీ పార్థసారథి, ఆర్ .ఐ. ఉదయ భాస్కర్, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ , ఝాన్సీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేద్దాం.....వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** పార్టీకి కష్టపడి పనిచేసి మళ్లీ అధికారంలోకి వద్దామని రాష్ట్రానికి వైయస్ జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే వరకు పార్టీకి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గిరిబాబుకు గ్రామంలో వైసీపీ నాయుకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. గిరిబాబు కార్యకర్తలను అభిమానులను కలిసిన అనంతరం మీరందరూ రాజకీయంగా నన్ను ముందుకు తీసుకువెళ్లి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గ్రామాల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి వచ్చేవరకు పార్టీకి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, సర్పంచ్ బోండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, రామిశెట్టి నాని, జల్లిగంపల ప్రభాకర్ రావు, తలారి రాజబాబు, రేఖా కృష్ణార్జునుడు, పంచాది చంటిబాబు, కోలా అప్పారావు, గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు






**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు
గోకులు తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రీతికరమైనరోజు కావడంతో ఉదయం4 30ని,, లకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోసి అనంతరం భక్తులకు దర్శమించారు. ఈరోజు భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారి అష్టోత్తర పూజలు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాలు వెలువడంతో విద్యార్థిని విద్యార్థులు ఆలయముకు వచ్చి శ్రీ స్వామివారికి 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారికి తమ కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు వేసవి తాపడం ఎక్కువగా ఉండటం వల్లన ఆలయ కార్యనిర్వాహధికారి ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు ఈరోజు ఉచిత మజ్జిగ ప్రసాదా వితరణ దాతలు సహకారంతో ఏర్పాటు చేసినారు ఈరోజు ఈ ఉచిత మజ్జిగ ప్రసాదం దాతలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ రెడ్డి రంగ ప్రసాద్ గారు వారి కుటుంబ సభ్యులు, అన్నదాతలు,అల్లూరి శ్రీనివాసరావు గారు, వంశీకృష్ణ గారు,ఈరోజు అన్నదాతలు గా వ్యవరించారు వారికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు, ఋషికేష్, కుమారాచార్యులు, రాఘవాచార్యులు శ్రీ స్వామివారి శేషా వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలతో సన్మానించారు ఈరోజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు, దండు ధనరాజు ఈ పూజా కార్యక్రమంలోదర్శించి కున్నారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు వీరు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## ఓడలరేవు లో ఓఎన్జీసి ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎంపీ గంటి హరీష్ మధుర్ బాలయోగి.
- ఓడలరేవు గ్రామస్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- ఓఎన్జీసి అధికారులకు ఎంపీ ఆదేశాలు



**అల్లవరం, పెన్ పవర్ ఏప్రిల్ 12:**అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం, ఓడలరేవు గ్రామస్థులు ఓఎన్జీసీ ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యం కల్పించాలని,గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హక్కుల సాధన కోసం చేపట్టిన 41 దీక్షా శిబిరాన్ని అమలాపురం ఎంపీ జీఎం హరీష్ బాలయోగి సందర్శించారు.వారికి సంఘీభావం తెలుపుతూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఓఎన్జీసీ యాజమాన్యంతో చర్చించి గ్రామస్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా దీర్ఘకాలంగా ఉన్న ఈ తరహా డిమాండ్ల పరిష్కారానికి ఓ ఎన్ జీ సి యాజమాన్యం సరైన,శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని కోరారు.అవసరమైతే ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# విద్యుత్ షాక్ తో ముగ్గురు జుట్టు కూలీలు మృతి





● మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 12 :** ధాన్యం బస్తాలు అన్ లోడ్ చేసే హైడ్రాలిక్ కన్వేయర్ ను తరలిస్తున్న క్రమంలో 11 కేవి విద్యుత్ వైర్లు కన్వేయర్ కు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి ముగ్గురు జుట్టు కూలీలు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని కాపవరం గ్రామంలోని సూర్య మహాలక్ష్మి రైసు మిల్లు బయటనున్న లారీ నుండి ధాన్యం దిగుమతి చేసేందుకు హైడ్రాలిక్ కన్వేయర్ ను మోసుకుంటూ తీసుకెళుతుండగా ప్రమాదవశాత్తు పైనున్న 11 కెవి విద్యుత్ వైర్లు కన్వేయర్ కు తగలడంతో జుట్టు కూలీలు ఆకుల శ్రీరాములు(35),జాజుల వెంకన్న(55),బలసాని అన్నవరం (55)లు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు .మృతులు ముగ్గురు కాపవరం గ్రామానికి చెందినవారు.దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు.జరిగిన ఘటనను అక్కడివారిని అడిగి తెలుసుకుని మృతుల కుటుంబాలను ఓదార్చారు.మిల్లు యాజమాన్యం, రైసుమిల్లర్ల అసోసియేషన్ వారితో మాట్లాడి ఒక్కో కుటుంబానికి 15 లక్షల రూపాయలు పరిహారం అందించేలా మిల్లు యాజమాన్యాన్ని ఒప్పించారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు అందేలా చూస్తానని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు.జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# ఇంటర్ ఫలితాలలో 'శ్రీ అగస్త్య' విద్యార్థుల హవా



**కాకినాడ,పెన్ పవర్ ఏప్రియల్ 12:** అనతికాలంలోనే జిల్లాలో తనకంటూ ప్రత్యేకత సాధించిన శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఇంటర్ ఫలితాలలోను తన ప్రత్యేకతను చాటుకుంది. గాంధీనగర్లోని శ్రీ అగస్త్య జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎస్ఆర్) అభినందించారు.జూనియర్ ఇంటర్ ఎంపిసిలో గురుపల్లి అలేఖ్య 465/470 మార్కులతో కళాశాల టాపర్ గా నిలవగా, 464 మార్కులతో పోలిశెట్టి సూర్యతేజ, ఎలిపే ఫ్రైజీ ప్రిస్కిల్లా, చీమలకొండ సాయి షణ్ముఖ్ సాత్విక్ లు రెండవ స్థానంలో నిలిచారని, జి. సోమశేఖర్, మారిన చాందినీ అలేఖ్య, సిగిరెడ్డి లాస్య, పట్టాభి రుత్విక్ సుజయ్లు 463 మార్కులు, గరుగు జోష్మిత సాహితి 462 మార్కులు,కెవిఎస్. గౌరీ శ్రవణ్, పి. లక్ష్మీ ప్రణతి, కెఎస్ఎన్. మణివర్మ, రేపాటి చరణ్ 461 మార్కులు, వెంటూరి తేజష్ వెంకట సాయి, అనిమిని శ్రీ దర్షిత్ 460 మార్కులు సాధించారన్నారు. తమ విద్యార్థులలో 15 మందికి 460 మార్కులకు పైబడి, 36 మందికి 450 మార్కులకు పైబడి సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపిసిలో సిహెచ్. సత్యవతి, కె. ఆహ్లాద 434/440 మార్కులతో టాపర్లుగా నిలవగా, ఎస్. శ్రేయ, జి.నిఖితలు 433 మార్కులు, కె. లతిక,కె. సాయి అభిరామ్ లు 431 మార్కులు సాధించారన్నారు.

సీనియర్ ఇంటర్ ఎంపిసిలో కాళ్ల ఛాయ చరిష్మా 988/1000 మార్కులతో టాపర్ గా నిలవగా,పి. హాసిని 982 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో వి. సువర్ణ లక్ష్మి 982/1000 మార్కులతో టాపర్గా నిలవగా, జిఎస్. సూర్య సంహిత్ 972 మార్కులు సాధించారన్నారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి, బైపిసిలలో 29 విద్యార్థులు 950 మార్కులకు పైబడి సాధించడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. అతి తక్కువమంది విద్యార్థులతో తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారకులైన అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బందికి ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకులం విద్యార్థినులు





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12.**
ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో గోపాలపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధాన అధ్యాపకురాలు ఎం రాజేశ్వరి తెలిపారు. ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థినులు 74 మంది పరీక్షలు వ్రాయగా 73 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 98.64% ఉత్తీర్ణత పొందారన్నారు. పి నవ్య శ్రీ 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించిందన్నారు. అలాగే వి.రోజి 470 మార్కులు గాను 447 మార్కులు పొందింది అన్నారు. ద్వితీయ సంవత్సరం సంబంధించి 64 మంది పరీక్షకు హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణులై 96. 4.5% సాధించారన్నారు. ఎం నిర్మలా కుమారి 1000 మార్కులకు గాను 980 మార్కులు సొంతం చేసుకున్నట్లు రాజేశ్వరి తెలిపారు. ఈ విద్యార్థినులను అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# ఇంటర్లో కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 12:**ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో మండలంలోని కస్తూరిబా బాలిక విద్యాలయం విద్యార్థులు శనివారం ప్రకటించిన ఫలితాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. కస్తూర్బా బాలిక విద్యాలయం నుండి ద్వితీయ సంవత్సరం సంబంధించి 31 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 27 మంది ఉత్తీర్ణత సాధించి 87 శాతం సాధించారు .అలాగే ప్రథమ సంవత్సరం 35 మంది విద్యార్థులు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించి 69 శాతం సాధించారు. గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సంబంధించి 45 మంది హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం సంబంధించి 47 మంది గాను ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు.

# భక్తిశ్రద్ధలతో చండీహెూమం



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12**: భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో చైత్ర శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని శనివారం చండీ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటని, లోక కళ్యాణార్థం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్ సృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హెూమం నిర్వహించడమే చండీ హెూమమని పండితులు ఈ సందర్భంగా హెూమం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# శృంగారాయునిపాలెంలో చురుగ్గా ఉపాధి హామీ పనులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 12:** మండలంలోని శృంగరాయునిపాలెం గ్రామంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉపాధి హామీ పథకం జెఈ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ఎమ్ సునీత శనివారం శృంగరాయునిపాలెం గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రెండు కాలువ పనులు జరుగుతున్నాయని, రెండుకాలువ పనుల్లో 155 మంది కూలీలతో కాలువ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వారి వెంట స్థానిక నాయకులు గొడే బాల, కరణం బూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు ఉన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,97,080, అన్నదాన విరాళాల ద్వారా రూ. 58,289, కేశఖండన ద్వారా రూ. 6,880, తులాభారం ద్వారా రూ. 500, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 18,060, మొత్తం రూ. 2,80,809 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు మూడు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పిఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :**ఇంటర్మీడియెట్ బోర్డు నిర్వహించిన 2025 పరీక్షల ఫలితాలలో పీ ఆర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. రెండవ సంవత్సరం ఫలితాలలో ఎలక్ట్రానిక్స్ గ్రూపుకు చెందిన డి .సాయి లక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ గ్రూపుకి చెందిన ఆర్. శిల్పిక 1000 కి 982 మార్కులు , మొదటి సంవత్సరం ఫలితాలలో ఎలక్ట్రానిక్స్ గ్రూపుకు బి.రూప ఆశ్రిత 500 కి 494 , ఓ ఏ ఎస్ గ్రూప్ శ్యామ సుందరి 486, గార్మెంట్ టెక్నాలజీ కె.భవానీ 478,నర్సింగ్ విద్యార్థిని కి.భవాని 474 , మెకానికల్ గ్రూప్ కి చెందిన మణికంఠ స్వామి 459 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు( కొండబాబు) విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సాయిలక్ష్మి తండ్రిఆటో డ్రైవర్ అని,రూప తండ్రి వెల్డర్,మిగతా చాలా మంది విద్యార్థినీ విద్యార్థుల తల్లి తండ్రులు రోజు కూలీ పనులు చేసుకునే వారే అయినప్పటికీ ఎంతో కష్టపడి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని అభినందించారు.విద్యార్థులందరినీ కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో అక్షర కాలేజ్ 81% ఉత్తీర్ణత




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 12:** ఇంటర్ పరీక్ష ఫలితాలలో 81శాతం ఉత్తీర్ణతతో జగ్గంపేట అక్షర కాలేజ్ విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ 470 మార్కులకు 465 మార్కులు సాధించి జగ్గంపేట నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన కాకి కావ్య కీర్తనను అక్షర కాలేజ్ కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అభినందించారు. జూనియర్ బైపీసీలో 440కి 429 సాధించిన సారిపల్లి యువనిక, జూనియర్ సీఈసీలో 500 కు 485 మార్కులు సవితల అంజన లను శుభాకాంక్షలు తెలియజేశారు. జూనియర్ ఇంటర్ లో 400 పైగా మార్కులు 92 మంది విద్యార్థులు సాధించారని సెకండ్ ఇంటర్లో 900 పైగా మార్కులు 72 మంది విద్యార్థులు సాధించారన్నారు. అక్షర కాలేజీ ఛైర్మన్ పాఠంశెట్టి సతీష్, కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అక్షర కాలేజ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెజవాడ మెట్రో ముందడుగు



**విజయవాడ, ఏప్రిల్ 12, పెన్ పవర్:**
విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో కలగా ఉంటున్న మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడుతోంది. భూసేకరణ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టారు. గన్నవరం, పెనమలూరు అధికారులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఆ నగరం పూర్తి అయితే దాని ప్రభావం విజయవాడపై పడనుంది. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా అక్కడ మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్రం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు చేపడుతున్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అధికారు పర్యటించారు. గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ.రంగారావు విజిట్ చేశారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో మెట్రోను నిర్మించనున్నారు. దీనికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టును మొదటి దశలో రెండు కారిడార్‌లతో పూర్తి చేయానున్నారు. మొదటి కారిడార్‌ను 26 కిలోమీటర్లు పూర్తి చేస్తారు. ఇది పీఎన్‌బీఎస్(పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్) నుంచి గన్నవరం వరకు ఉండబోతోంది. రెండోది పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.4 కిలోమీటర్లు. మొత్తం 38.4 కిలోమీటర్ల మెట్రోప్రాజెక్టును 34 స్టేషన్లతో ఏర్పాటు చేయనున్నారు. రెండో దశలో 27.75 కిలోమీటర్లు విస్తరించనున్నారు. మొత్తంంగా రెండు దశలు కలుపుకుంటే 66.15 నిడివితో విజయవాడ మెట్రోను పూర్తి చేయనున్నారు. మొదటి దశలో 11వేల 9 కోట్లు ఖర్చు చేసేందుకు అంచనాలు సిద్ధమయ్యాయి. ఈ దశలో భూసేకరణ 1152 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 91 ఎకరాలు సేకరించాలనే ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపించారు. దీన్ని వేగవంతం చేసేందుకు అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 11.71 ఎకరాలు సేకరించనున్నారు. ఈ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూమలు కూడా ఉన్నాయి. రైల్వే శాఖకు చెందిన భూమి ఎకరాకుపైగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి దాదాపు ఐదు ఎకరాల వరకు ఉంది. మిగతా 75 ఎకరాలకుపైగా భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే విజయవాడ రూపురేఖలు మారిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్రంతో చర్చించి డీపీఆర్‌ను ఒప్పించుకుంది. ఇప్పుడు భూసేకరణకు సంబంధించిన అడ్డంకులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్టును చాలా భిన్నంగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైవే గుండా నిర్మిస్తున్నందున వాహనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. అందుకే దీన్ని డబుల్ లేయర్ మెట్రో నిర్మించనున్నారు. ఫ్లైఓవర్ మీదుగా మెట్రో ట్రాక్ వేస్తారు. రామవరప్పాడు వద్ద ఒక ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై మరో ఫ్లై ఓవర్ ఉంటుంది. దానిపై మెట్రో లైన్ వస్తుంది. భిన్నంగా ఉండే ఈ మెట్రోతోపాటు విశాఖలో నిర్మించనున్న మెట్రో కోసం కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల కోసం 42,362 కోట్లు ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకుంది.


# పాపం...గోరంట్ల మీడియా ముందు ముసుగేసి



**అనంతపురం, ఏప్రిల్ 12, పెన్ పవర్:** పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడుతూ, పోలీసులపై జులుం ప్రదర్శించి వారి విధులకు ఆటంకం కలిగించిన గోరంట్ల.మాధవ్ తో పాటు ఆయన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేశామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తుండగా తన అనుచరులతో పోలీస్ వాహనాన్ని అనుసరించారు గోరంట్ల మాధవ్. కారు ఆపి మరీ పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీసులు గోరంట్ల మాధవ్, అతని అనుచరుల బారి నుండి నిందితుడిని రక్షించి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొస్తుండగా మరలా గోరంట్ల మాధ వ్అతని అనుచరులు పోలీస్ వాహనాన్నితమ వాహనాలతో వెంబడిస్తూ నిందితుడిని , పోలీసులను భయభ్రాంతులకు గురి చేశారని ఎస్పీ తెలిపారు. పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడటం, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించి భవిష్యత్తులో ఎవరూ కూడా ఇటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని గోరంట్ల.మాధవ్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక బృందాన్ని పోగుచేయడం. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి గురించి అసభ్యకరంగా , వ్యక్తిగత దూషణలకు పాల్పడటం వంటి పలు ఘటనలకు సంబంధించి గోరంట్ల మాధవ్ పై కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే ఒక పోక్సో కేసుతో పాటు 04 ఇతర కేసులు కూడా నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గోరంట్ల మాధవ్ మాజీ సీఐ. ఎంతో మంది నిందితుల్ని, నేరస్తుల్ని అలా మీడియా ముందు నిలబెట్టి ఉంటారు..ఇప్పుడు ఆయనే అలా నిలబడాల్సి వచ్చింది. మీడియా ముందు ఆయనను ప్రవేశ పెట్టేందుకు తీసుకు వచ్చే సమయంలో..

ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము మాజీ పోలీసు అధికారినని..మాజీ ఎంపీనని.. మీడియా ముందు ఎలా నిలబెడతారని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న ఆయనకు ముసుగేసి మీడియా ముందు ప్రవేశ పెట్టి.. ఆ తర్వాత కోర్టుకు తరలించారు. మాజీ ఎంపీగా ఉన్న ఆయన దుందుడుకుగా మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూంటారు. మామూలుగా అయితే ఆయన అరెస్టు అయ్యే వారు కాదు. అరెస్టు చేస్తారని తెలిసి కూడా ఆయన పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడ్ని పోలీసులపై దౌర్జన్యం చేసి మరీ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనను అడ్డుకోవడానికి ఓ పోలీసు అధికారి చెంప చెళ్లుమనిపించారని చెబుతున్నారు. ఇప్పుడు గోరంట్ల మాధవ్ .. జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

# గంటా ఫ్రస్టేషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడూ...



**విశాఖపట్టణం, ఏప్రిల్ 12, పెన్ పవర్:**
గంటాశ్రీనివాసరావు సీనియర్ రాజకీయ నాయకుడు. ఆయన పార్టీలు మారినా అధికారంలో ఉన్న పార్టీలో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు ఉన్న అంగబలం, అర్థబలం మంత్రిపదవిని తెచ్చిపెట్టాయి. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో చోడవరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి నుంచిపోటీ చేసి గెలుపొందారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని చేపట్టారు. 1999లో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019 లో టీడీపీ నుంచి విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖకు వచ్చి స్థరపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తర్వాత రాజకీయ నాయకుడిగా మారారు.ప్రతి సారీ నియోజకవర్గాలు మారటం ఆయనకు హాబీ. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయరు. అలా తన రాజకీయాలను నెట్టుకొస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఈసారి మాత్రం చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కలేదు. తనకంటే పార్టీలో జూనియర్ అయిన వంగలపూడి అనితకు హోంమంత్రిగా నియమించడం, అదే జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడికి స్పీకర్ పదవి రావడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కలేదు. అదే సమయంలో గంటా శ్రీనివాసరావు వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కడంతో పాటు జనసేన నుంచి కాపులు, టీడీపీ నుంచి కాపులు ఎక్కువగా ఉండటంతో సామాజికవర్గం కూడా గంటా శ్రీనివాసరావును దెబ్బతీసిందనే చెప్పాలిఅయితే గంటా శ్రీనివాసరావుపై

అధినాయకత్వానికి గతంలో ఉన్న సదభిప్రాయం మాత్రం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు కనీసం ఆయన కూర్చున్న చోటు నుంచి లేచి అప్పటి అధికారపక్షాన్ని ఎదిరించలేదన్న విమర్శలున్నాయి. అదే సమయంలో చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా గంటా శ్రీనివాసరావు పట్టీపట్టనట్లు వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే ఈసారి మంత్రివర్గంలో దూరం పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి

అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక ఐదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు సాధారణ ఎమ్మెల్యేగానే చూడాల్సి ఉంటుందిఅందుకే ఆయనలో ఫ్రస్టేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ ఉద్యోగులపై దూషణలకు దిగడంతో పాటు తరచూ సహనం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి రాలేదన్న అక్కసు ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక ఐదేళ్ల పాటు కాపు సామాజికవర్గం కోటాలో గంటా శ్రీనివాసరావుకు మాత్రం మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదు. నారాయణ చంద్రబాబు మంత్రి వర్గంలో పూర్తికాలం మంత్రిగా కొనసాగుతారు. అలాగే జనసేన నుంచి ఇద్దరు ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన మంత్రులుంటారు. ఈ నేపథ్యంలో గంటా శ్రీనివాసరావుకు కనుచూపు మేరలో మంత్రి పదవి దొరకడం అసాధ్యమని తెలిసి కొంత ఫ్రస్టేషన్ కు గురవుతున్నట్లు కనిపిస్తుంది.

# మార్పు పదాన్నే నమ్ముకున్న జగన్



**కడప, ఏప్రిల్ 12, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఒంటరి పోరు చేస్తున్నారు. అయితే ఇది ఎంతవరకూ విజయాన్ని అందిస్తుందన్నది పక్కన పెడితే జగన్ ఆత్మవిశ్వాసానికి మాత్రం మంచి మార్కులు వేయాల్సిందే. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన నాటి నుంచి జగన్ తీసుకున్న రాజకీయ నిర్ణయాలే ఆయనను ప్రజల్లో హీరోగా నిలిచేలా చేశాయన్న దానిలో నిజముంది. సోనియా గాంధీ అంతటి నేతనే ఎదిరించి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టడం అంటే ఆషామాషీ కాదు. అంతేకాదు పదహారు నెలలు జైలులో ఉండటానికి కూడా ఆయన సిద్ధపడ్డాడు. జగన్ కు సుఖాలు ఎంత తెలుసో? కష్టాలు అదేస్థాయిలో అనుభవించిన నేతగా ప్రజల్లో పేరుపొందారు. కష్టాలను కూడా చిరునవ్వుతో స్వీకరించడం జగన్ స్పెషాలిటీ.ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో తిరిగి తామే మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ పదే పదే చెబుతూ క్యాడర్ లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ప్రదర్శించే ధైర్య సాహసాలే ఆయనకు ఎక్కువ మంది అభిమానులను తెచ్చిపెట్టాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక సినిమా హీరో కు ఉన్నంత క్రేజ్ జగన్ కు ఉండటం, జగన్ బయటకు వస్తే వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం అసాధారణమైన విషయమే. అధికారంలో ఉన్నప్పుడంటే జనసమీకరణ చేశారని అనుకోవచ్చు. ఓటమి తర్వాత రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా జగన్ ను ఊపిరి తీసుకోనివ్వకుండా కార్యకర్తలు చుట్టుముడుతున్నారంటే జగన్ బలం ఏంటో వేరే చెప్పాల్సిన పనిలేదుఅందుకే ప్రత్యర్థులు ఎవరూ జగన్ ను ఎప్పుడూ తక్కువ అంచనా వేయరు. వేయలేరు కూడా. ఆంధ్రప్రదేశ్ లో విచిత్రమైన రాజకీయ పరిస్థితులున్నాయి. అయితే టీడీపీ లేదంటే వైసీపీ అధికారంలోకి రావాల్సిందే. ఈ రెండు పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేదు. ఓటు బ్యాంకు విషయంలోనూ వైసీపీకి బలం మామూలుగా లేదు. క్షేత్రస్థాయిలో బలమైన పార్టీగా ఎదిగిన వైసీపీకి గత ఎన్నికల్లోనూ దారుణంగా ఓటమి చవి చూసినా నలభై శాతం ఓట్లు వచ్చాయంటే సామాన్య విషయమేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. సీట్ల నెంబర్లలో తేడా ఉండవచ్చేమో కానీ, మూడు పార్టీలు కలిస్తే వచ్చిన ఓట్లలో జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చాయంటే ఎక్కువ మంది జనం జగన్ అభిమానిస్తున్నట్లే లెక్కేసుకుని మరీ ప్రస్తుత పాలకులు వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.సహజంగా ఎన్ని మంచి పనులుచేసినా, జనం మార్పు కోరుకుంటారు. జగన్ కూడా బహుశా అదే అంచనాలో ఉన్నట్లుంది. అందుకే చాలా కాన్ఫిడెంట్ గా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెబుతున్నారు. అదే సమయంలో ఇకపై తాను జనంలోనే ఉంటానని కూడా హామీ ఇస్తున్నారు. జగన్ నిజంగా జనంలోకి వస్తే పార్టీకి మరింత హైప్ రావడం ఖాయమన్న అంచనాలు వినపడుతున్నాయి. మరోవైపు వైసీపీ నేతలు వరస అరెస్ట్ లు కూడా పార్టీకి కొద్దో గొప్పో సానుభూతిని తెచ్చిపెడతాయి తప్పించి, నష్టం మాత్రం చేకూర్చవన్న నమ్మకంతో ఫ్యాన్ పార్టీ నేతలున్నారు. మొత్తం మీద ఏతా వాతా జగన్ మాత్రం తదుపరి ముఖ్యమంత్రిని తానేనని ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. మరి ప్రజల తీర్పు రావడానికి మరోనాలుగేళ్ల సమయం ఉంది. ఈలోగా ఎన్ని మార్పులు జరుగుతాయన్నది వేచి చూడాలి.

# కాకాణి కోసం ప్రత్యేక బృందాలు



**నెల్లూరు, ఏప్రిల్ 12, పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. అందులో భాగంగానే క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, దోపిడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చుట్టూ పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. విచారణకు హాజరుకాకపోవడంతో ఇక లాభంలేదని ఆయనపై లుకౌట్ నోటీసులు జారీచేశారట. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా విమానాశ్రయాల్లోనే అడ్డుకోవచ్చన్నది పోలీసుల ప్లాన్ గా తెలుస్తోంది.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణిపై కేసు నమోదు కావడం, విచారణకు రావాలని ఎన్నిసార్లు నోటీసులిచ్చినా ఆయన లెక్కచేయడంలేదట. నోటీసులను తీసుకునేందుకు కాకాణి ఇంట్లో ఉండడంలేదంట. అయితే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడం.. తదితర పరిణామాల నేపథ్యంలో కొద్ది రోజులుగా కాకాణి ఎవ్వరికీ కన్పించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారట.ముఖ్యంగా హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో..కాకాణిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారంట. కాకాణి కోసం దాదాపు 7 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఏపీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో సైతం వేటాడుతున్నట్లు సమాచారం. కాకాణి కన్పిస్తే చాలు వెంటనే అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా ఉన్నారంట.ఇక వైసీపీ హయాంలో మద్యం స్కాం వ్యవహారం మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టే తిరుగుతోందట. దీంతో సిట్ విచారణకు రావాలంటూ కసిరెడ్డికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా..ఆయన కంటిన్యూస్‌గా డుమ్మా కొడుతున్నారంట. బుధవారం విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇచ్చారంట అధికారులు.మరి ఈసారైనా కసిరెడ్డి విచారణకు వెళ్తారా..ఒకవేళ వెళ్లకుంటే సిట్ అధికారులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ మొదలైంది. 3రోజుల క్రితం కసిరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళిన సమయంలో కూడా హైదరాబాద్‌లో ఆయన లేరని అధికారులు గుర్తించారట. దీంతో ఆయన ఇంటికి నోటీసులు అంటించి, ఆయన బంధువులకు కూడా నోటీసులు ఇచ్చారట పోలీసులు. ఇంతకుముందు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా కూడా కసిరెడ్డి మాత్రం విచారణకు హాజరుకాకుండా డుమ్మాలు కొడుతున్నారంట.వైసీపీ హయాంలో వేల కోట్ల లిక్కర్ అవినీతి జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టీడీపీ ఆరోపించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లిక్కర్ స్కాంపై స్కాన్ చేయాల్సిందే అంటూ విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. ఐతే వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన తర్వాత లిక్కర్ స్కాంలో కర్మ, కర్త, క్రియ అంతా కసిరెడ్డి అంటూ ఆరోపించి పెద్ద బాంబే పేల్చారు. దీంతో అధికారులు కసిరెడ్డిపాత్రపై ఫోకస్ పెట్టి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైఉన్నారంట.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన కసిరెడ్డి%౯ా%వైసీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా వ్యవహరించారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కసిరెడ్డి విదేశాల్లో ఉన్న సమయంలోనే అక్కడ లిక్కర్ బిజినెస్ చేసినట్లు అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఏ లిక్కర్ కంపెనీ నుంచి ఎంత సరుకు కొనాలో..ఏరోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో ఇదంతా కసిరెడ్డే నిర్ణయించేవారని రాజకీయవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐతే నోటీసులకు కూడా కసిరెడ్డి స్పందించకపోవడంతో ఇక ఆయనకు కూడా లుకౌట్ నోటీసులు జారీచేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారట. మరి కసిరెడ్డి పోలీసుల నోటీసులకు స్పందించి వాచారణకు హాజరవుతారా లేక కాకాణిలాగే అజ్ఞాతంలోనే ఉంటారా అన్నది రాబోయే రోజుల్లో తేలిపోనుంది.

# వరల్డ్ క్లాస్ ఫినిషర్.. రెండు సీజన్‌లలో ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఇంటికి





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో అన్ లక్కీ ప్లేయర్ ఎవరైనా ఉన్నారంటే న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ అనే చెప్పాలి. వరల్డ్ క్లాస్ బ్యాటర్ గా పేరున్నా.. టాప్ ఫినిషర్ గా గుర్తింపు ఉన్నా ఈ కివీస్ ఆల్ రౌండర్ కి గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ ఆడే ఛాన్స్ రావడం లేదు. గత సీజన్ లో సన్ రైజర్స్ తరపున ఒక్క మ్యాచ్ లో ఆడే అవకాశం రాకపోగా.. ప్రస్తుత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ పై బెంచ్ కే పరిమితమయ్యాడు. అతని దురదృష్టానికి తోడు గాయం కారణంగా ఐపీఎల్ 2025 మొత్తానికి దూరమయ్యాడు. ఫిలిప్స్ గాయపడడంతో గుజరాత్ టైటాన్స్ కు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.

గజ్జల్లో గాయం కారణంగా మిగిలిన ఫిలిప్స్ స్వదేశానికి వెళ్లనున్నట్టు సమాచారం. ఫిలిప్స్ పై త్వరలోనే అధికార ప్రకటన రానుంది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ జరుగుతున్నా సమయంలో ఫిలిప్స్ గాయపడ్డాడు. ఈ మ్యాచ్ లో గుజరాత్ తరపున ఫీల్డింగ్ వచ్చిన అతనికి గజ్జల్లో గాయమైంది. దీంతో మైదానం వదిలి వెళ్ళిపోయాడు. ఫిలిప్స్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. "ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్ (%బా=ం%)తో జరిగిన మ్యాచ్‌లో గజ్జలో గాయం కారణంగా గ్లెన్ ఫిలిప్స్ న్యూజిలాండ్‌కు తిరిగి వచ్చాడు. గ్లెన్ త్వరగా కోలుకోవాలని గుజరాత్ టైటాన్స్ కోరుకుంటుంది". అని గుజరాత్ టైటాన్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ జట్టులో ఐదుగురు విదేశీ ఆటగాళ్లు మాత్రమే ఉన్నారు. జోస్ బట్లర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రషీద్ ఖాన్, జెరాల్డ్ కోట్జీ, కరీం జనత్. ఐపీఎల్ ప్రతి జట్టుకు ఎనిమిది మంది విదేశీ ఆటగాళ్లను కలిగి ఉండటానికి అనుమతి ఇచ్చింది. దీంతో టైటాన్స్ తమ జట్టులో మరో ముగ్గురు ఫారెన్ ప్లేయర్స్ ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఇప్పటికే వ్యక్తిగత కారణాల వలన సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ రబడా స్వదేశానికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ దూసుకెళ్తుంది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుంది.

**గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, షారుక్ ఖాన్, జోస్ బట్లర్, కగిసో రబడ, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ లో అర్షా ఖాన్, జయపాల్ శర్మ, అనుజ్ పాల్ శర్మ, అనూజ్ యాదవ్

# గుజరాత్ జోరుకు బ్రేక్.. లఖ్‌నవూ హ్యాట్రిక్ విజయం



హైదరాబాద్ పెన్ పవర్: లఖ్‌నవూ: ఐపీఎల్ 2025లో వరుసగా విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ కు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ షాక్ ఇచ్చింది. ఏకనా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని లఖ్‌నవూ 4 వికెట్లు కోల్పోయి మూడు బంతులు మిగిలుండగా ఛేదించింది. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ (58బీ 31 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (61బీ 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్స్‌లు) మరోసారి మెరుపులు మెరిపించాడు. మిచెల్ మార్ష్ ఈ మ్యాచ్‌లో ఆడకపోవడంతో ఓపెనర్‌గా వచ్చిన రిషభ్ పంత్ (21బీ 18 బంతుల్లో 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆయుష్ బదోని (28లి) రాణించాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. లఖ్‌నవూకు ఇది హ్యాట్రిక్ విజయం కాగా.. గుజరాత్‌కు రెండో ఓటమి.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ బ్యాటర్లలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (60బీ 38 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), సాయి సుదర్శన్ (55బీ 35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు బాదారు. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. జోస్ బట్లర్ (16బీ 14 బంతుల్లో 2 ఫోర్లు), రూథర్‌ఫోర్డ్ (22బీ 19 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. వాషింగ్టన్ సుందర్ (2) నిరాశపర్చాడు. షారుక్ ఖాన్ (11), రషీద్ ఖాన్ (4) నాటౌట్‌గా నిలిచారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ 2, శార్దూల్ ఠాకూర్ 2, దిగ్వేశ్ రాఠీ, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**భారీ స్కోరు చేసేలా కనిపించినా..**

ఓపెనర్లు గుజరాత్‌కు అదిరిపోయే శుభారంభం అందించారు. క్రీజులో పాతుకుపోయిన గిల్, సుదర్శన్ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా నిలకడగా బౌండరీలు బాదారు. 8 ఓవర్లకు వరకు ప్రతి ఓవర్‌లో కనీసం ఒక్క బౌండరీ రాబట్టారు. గిల్ 31 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. దిగ్వేశ్ సింగ్ రాఠీ బౌలింగ్‌లో 46 పరుగుల వద్ద సుదర్శన్ ఇచ్చిన క్యాచ్‌ను అబ్దుల్ సమద్ డ్రాప్ చేశాడు. అదే ఓవర్‌లో చివరి బంతికి ఫోర్ కొట్టి సుదర్శన్ హాఫ్ సెంచరీ (32 బంతుల్లో) అందుకున్నాడు. ఈ క్రమంలో 12 ఓవర్లకు 120/0 స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచిన గుజరాత్ సునాయసంగా 200కు పైచిలుకు పరుగులు చేసేలా కనిపించింది. కానీ, 13 ఓవర్ నుంచి లఖ్‌నవూ బౌలర్లు పుంజుకున్నారు. 25 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు పడగొట్టి స్కోరు వేగానికి కళ్లెం వేశారు. అవేశ్ ఖాన్ బౌలింగ్‌లో గిల్.. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో 120 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే రవి బిష్ణోయ్ ఒకే ఓవర్‌లో సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌ను వెనక్కి పంపాడు. నిలకడగా ఆడిన బట్లర్.. దిగ్వేశ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్‌కు చిక్కాడు. దీంతో 17 ఓవర్లకు గుజరాత్ 147/4తో నిలిచింది. తర్వాత 18, 19 ఓవర్లలో కలిపి 22 రన్స్ వచ్చాయి. ఇన్నింగ్స్ చివరి ఓవర్ వేసిన శార్దూల్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టాడు. రూథర్ ఫోర్డ్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగ్గా.. తర్వాత బంతికే రాహుల్ తెవాతియా (0).. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు.

## బీభత్సం సృష్టించిన గాలి దుమారం..

# భయంతో కేకలు పెట్టిన రోహిత్ శర్మ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం దిల్లీ క్యాపిటల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడనుంది. ఇప్పటికే దిల్లీకి చేరుకున్న హార్దిక్ సేన ప్రాక్టీస్‌ను ముమ్మరం చేసింది. అయితే, దిల్లీ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటికే దిల్లీ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ దుమ్ము ఎఫెక్ట్ ముంబయి ఇండియన్స్ జట్టుపైనా పడింది. ఆ జట్టు ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తుండగా విపరీతంగా దుమ్ము వచ్చేసింది. అదే సమయంలో రోహిత్ తన సహచరులను వెనక్కి వచ్చేయండంటూ పిలుస్తూ అరిచిన వీడియోలు వైరల్‌గా మారాయి. కోచ్ మహేల జయవర్ధెనె, లసిత్ మలింగతోపాటు దీపక్ చాహర్, బౌల్ట్ ఆటగాళ్లు పరుగులు పెట్టారు. రోహిత్ మాట్లాడుతూ.. "నువ్వు ఎందుకు నా వీడియో తీస్తున్నావు? అటువైపు రికార్డ్ చేయి" అని వ్యాఖ్యానించాడు.

**ముంబయికి ఒకే ఒక్క విజయం..**


ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కేవలం ఒక్క విజయాన్ని మాత్రమే సాధించింది. ఐదింట్లో నాలుగు ఓటములు ఎదురయ్యాయి. ఇప్పుడు దిల్లీతో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైతే మాత్రం ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారతాయి. మరోవైపు దిల్లీ వరుస విజయాలతో జోష్ మీదుంది. నాలుగుకు నాలుగు విజయాలు సాధించి ప్లేఆఫ్స్ దిశగా సాగుతోంది.

వామికా గబ్బి పూల చీరలో ప్రశాంతమైన ఆత్మవి శ్వాసంతో మెరుస్తోంది



# పవన్ కళ్యాణ్ బావుందన్న కథను కావాలని పక్కనపెట్టా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూడు సినిమాలకు కమిట్ అయిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ మూడు సినిమాలు ఎప్పుడో రిలీజవాల్సింది. కానీ ఇప్పటివరకు వాటిలో ఒక్క సినిమా కూడా రిలీజ్ కాలేదు. పవన్ ఏపీ రాజకీయాల్లో బిజీ అవడం వల్ల కమిట్ అయిన సినిమాలకు కూడా డేట్స్ ఇవ్వలేకపోతున్నాడు. దర్శకనిర్మాతలు కూడా విషయాన్ని అర్థం చేసుకుని పవన్ కు కుదిరినప్పుడే షూటింగ్స్ పెట్టుకుంటున్నారు. పవన్ ఇప్పుడు కమిట్ అయిన సినిమాలను పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్త సినిమాలను ఒప్పుకుంటాడో లేదో కూడా తెలియదు. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పవన్ అసలు ఖాళీగా లేరు. ఓ వైపు డిప్యూటీ సీఎంగా తన బాధ్యతల్ని నెరవేరుస్తూనే మరోవైపు హీరోగా ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేస్తున్నారు. పవన్ సరే అంటే సినిమాలు చేయడానికి ఎంతోమంది దర్శకనిర్మాతలు రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బొమ్మరిల్లు భాస్కర్ గతంలో తాను పవన్ కళ్యాణ్ కు ఓ కథ వినిపించినట్టు చెప్పుకొచ్చాడు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రీసెంట్ గా సిద్దు జొన్నలగడ్డ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా జాక్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. జాక్ మూవీకి ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తుంది. జాక్ ప్రమోషన్స్ లో భాగంగా బొమ్మరిల్లు భాస్కర్ పలు విషయాలను వెల్లడించాడు. తన కెరీర్ బెస్ట్ మూవీ ఇప్పటివరకు తీయలేదని, ఆ మూవీ చేయాలనుందని, ఆరెంజ్ మూవీ టైమ్ లోనే పవన్ కళ్యాణ్ కు ఆ కథ చెప్పానని, ఆ మూవీని తీస్తే బెస్ట్ సినిమా అవుతుందని, ఆ కథ పవన్ కు చెప్పినప్పుడు ఇలా కూడా కథలు రాస్తారా? చాలా డిఫరెంట్ గా బావుందన్నారని భాస్కర్ తెలిపాడు. పవన్ ఆ కథను అంతగా మెచ్చుకున్నప్పటికీ తానే దాన్ని పక్కన పెట్టానని, ఆ కథ ఫినిష్ చేయాలంటే తాను చాలా లైఫ్ ను ఎక్స్‌పీరియెన్స్ చేయాలనిపించిందని, ఆ అనుభవాలే కథకు చాలా వరకు పనికొస్తాయనిపించిందని, ఇప్పుడు ఆ స్టోరీకి కావాల్సిన ఎక్స్‌పీరియెన్స్ వచ్చిందని, అందుకే స్టోరీని రెడీ చేసినట్టు భాస్కర్ చెప్పుకొచ్చాడు. మరి భాస్కర్ ఇప్పుడు ఆ కథను పవన్‌కే చెప్తాడా లేదా మరో స్టార్ హీరోతో చేస్తాడా అనేది చూడాలి. అయితే అప్పుడెప్పుడో పవన్ బావుందని చెప్పిన కథను ఇప్పుడు తీస్తే వర్కవుట్ అవుతుందా అనేది కూడా ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పదిహేనేళ్లలో చాలా మార్పులొచ్చాయి. కాబట్టి బొమ్మరిల్లు భాస్కర్ ఆ కథను ఇప్పటి ట్రెండ్ కు తగ్గట్టు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



తాప్సీ యొక్క క్లాసీ ఆకర్షణ ఆన్‌లైన్‌లో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com